

జోరుగా కల్తీకల్లు అమ్మకాలు

డైజోఫామ్ మత్తులో బాధితులు

మామూళ్లలో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు

అనుమతులు 3 షాపులకు, వెలిసింది 36





రూరల్ మండలంలో కల్తీ కల్లు తయారు చేస్తున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-హిందూపురం

ఏదైనా చిన్న వ్యాపారం చేయాలంటే వివిధ శాఖల అనుమతులు అవసరం. ఇక మద్యం, కల్లు వ్యాపారాలు అంటే నిబంధనలు మరింత కఠిన తరంగా ఉంటాయి. నకిలీ మద్యం, కల్తీకల్లు ప్రాణంతకం కావడంతో వాటి విక్రయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందుకోసమే ఏర్పాటైన ఎక్సైజ్ శాఖలో నిబంధనలు చాలా కఠినతరంగా ఉంటాయి. అనుమతులు లేకుండా ఒక్క సీసా మద్యం కానీ, కల్లు గాని విక్రయిస్తే కేసులు నమోదు అవుతాయి. విక్రయించిన వారు జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. అయితే విచిత్రం ఏమో కాని శ్రీ సత్యసాయి జిల్లాలో కల్తీ కల్లు ఏరులై పారుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.కల్తీ కల్లు తాగిన వారు డైజోఫామ్ మత్తులో అసుపత్రి పాలవుతున్నారు. దీనికి నిదర్శనం ఇటీవల పెనుకొండ నియోజక వర్గంలో జరిగిన సంఘటనలే. శ్రీ సత్య సాయి జిల్లాలోనే హిందూపురం, మడకశిర నియోజకవర్గాలు టాడి హబ్‌గా పేరొందాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 400 దాకా అధికారికంగా కల్లు దుకాణాలు ఉంటే అధికార పార్టీ నేతల కనుసన్నల్లో, అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిదుల కనుసన్నల్లో ఎటువంటి అనుమతులు లేకుండానే నడిచే కల్లు దుకాణాలు వందల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యాపారాల్లో అధికార పార్టీకి చెందిన కొంత మంది నాయకులతో పాటు హిందూపురంలో ఓ ప్రజాప్రతినిధి సైతం ఉన్నారు. దీంతో ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించడానికి భయపడుతున్నట్లు తెలుస్తోంది. పరిగి మండలం గొల్లపల్లి వద్ద ఉన్న డిపో కల్తీకల్లు సిద్ధం చేసి హిందూపురం, పరిగి, లేపాక్షి మండలాల్లో దాదాపు 100 నుంచి 120 కౌంటర్లను ఏర్పాటు చేసి కల్లు వ్యాపారాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ దుకాణాలపై దాడులు చేయడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. పరిగి మండలం బీచగానపల్లిలో ఓ వ్యక్తి 11 మందితో సోసైటిని ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇతను అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే అందులో ముగ్గురిని తొలగించి, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిసింది. ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నా ఎక్సైజ్ శాఖలో చలనం మాత్రం కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎవరికి ఎమైనా తమకు అందే మాముళ్లు సకాలంలో అందుతుంటే చాలు అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కల్తీ కల్లు తాగి పెనుకొండ నియోజకవర్గంలో ఎంతో మంది అసుపత్రి పాలయ్యారు.

చెట్లు తక్కువ కల్లు ఎక్కువ

హిందూపురం, మడకశిర నియోజకవర్గాలను ఎక్సైజ్ శాఖ టాడి హబ్‌గా గుర్తించింది. అయితే ఈ ప్రాంతాల్లో చెట్లు తక్కువ ఉన్నా కల్లు వ్యాపారం మాత్రం 'మూడు చెట్లు 300 సీసాలు' అన్న చందంగా కొనసాగుతోంది. హిందూపురం ప్రాంతంలో ఈత చెట్ల వనాలు నామమాత్రం. ఎప్పుడో తాతలు, ముత్తాతల కాలంలో ఉన్న ఈత వనాలు ప్రస్తుతం కనుమరుగయ్యాయి. అక్కడక్కడ మాత్రం కొన్ని కనిపిస్తున్నాయి. అయితే ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఎటుచూసినా ఈత వనాలే కనిపిస్తున్నాయి. ప్రశ్నిస్తే పాత రికార్డులు తెరిచి ఆ గ్రామంలో, ఈ గ్రామంలో ఈత వనాలు వున్నాయంటూ 50 సంవత్సరాల నాటి లెక్కలను నేటికి చూపిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఈత చెట్లు లేకపోయినా ఈ ప్రాంతంలో భారీగా కల్లు ఉత్పత్తి జరుగుతోంది. ఈ కల్లు అంతా చెట్లనుంచి వచ్చిన కల్లు అనుకుంటే పొరబడినట్లే. ఇక్కడ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి కొందరు బడాకల్లు వ్యాపారులు చేరి నకిలీ కల్లు వ్యాపార కేంద్రాలు పెట్టుకున్నారు. ప్రమాదకరమైన క్లోరైల్, హైడ్రేడ్, డైజోఫామ్ తదితర రసాయనాలను ఉపయోగించి కల్లులాంటి తెల్లటి విషాన్ని తయారు చేసి మందుబాబులపై ప్రయోగిస్తున్నారు. దీనికి అలవాటుపడిన వారు తాగకుండా ఉండలేని పరిస్థితి. ఈ విషపు కల్లుతాగి క్రమ క్రమంగా ఆరోగ్యం క్షీణించి ప్రాణాలు పోగొట్టుకుంటున్న అభాగ్యులు ఎందరో ఈ ప్రాంతంలో కనిపిస్తున్నారు. గతంలో లేపాక్షి మండలం తిమ్మగానిపల్లి గ్రామంలో కల్తీకల్లు దొరక్కపోవడంతో దాదాపు 10 మందికిపైగా పిచ్చివాళ్ళుగా మారిపోయి ఇందులో ఒక వ్యక్తి కాల్చుకొని చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. మరికొంతమంది వింత వ్యాధితో బాధపడుతున్న సంఘటనలు సైతం వున్నాయి. ప్రతినెల కల్లు సాంపుల్స్ ప్రయోగశాలకు పంపిస్తున్నా అంతా సక్రమంగానే ఉన్నాయంటూ నివేదికలు వస్తున్నాయంటే కల్తీకల్లు మాఫియా ఏ స్థాయిలో మేనేజ్ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైన సెబ్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా దాడులు చేసి అనుమతులు లేని కల్లు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సుంది.

సరిహద్దులో అధిక విక్రయాలు

జిల్లా అత్యధికంగా కర్నాటక సరిహద్దును పంచుకుంటోంది. ఎక్సైజ్ శాఖ పరిధిలో టిసిఎస్‌లు 59, గ్రూపు షాపులు 89, టి ఎఫ్ టి లు 177, దుకాణాలు 347 ఉన్నాయి. ఇవన్నీ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. గత సంవత్సరం రెన్యువల్ సందర్భంగా పుట్టపర్తి లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్లు దుకాణాల కోసం పోటీపడే వారితో జాతరను తలపించింది. ఏ కుగ్రామానికి వెళ్ళినా రెండు, మూడు దుకాణాలు కనిపిస్తున్నాయి. హిందూపురం, మడకశిర, ఆగలి, అమరాపురం, లేపాక్షి, చిలమత్తూరు, మడకశిర, పరిగి, రొద్దం, గోరంట్ల, అమడుగురు, తనకల్లు వరకు కర్నాటక సరిహద్దు ప్రాంతం ఉంది. కర్నాటకలో కల్లు దుకాణాలు లేకపోవడంతో జిల్లాలో ఉన్న ఈ దుకాణాలకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. ఈత చెట్టు నుంచి ఐదు లీటర్ల కల్లు వస్తే దీనికి కల్తీ చేసి 50 లీటర్లు తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాణాంతక ముత్తు పదార్థాలతో కల్లు తయారు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కల్లు తయారీదారులు ప్రాంతాల వారీగా విభజించుకుని ఈత చెట్ల నుంచి కొంత కల్లును సేకరించి మత్తు పదార్థాలను కలిపి తయారుచేస్తున్నారనిది అక్షర సత్యం. జిల్లా సరిహద్దుల్లో ఉన్న కల్లు దుకాణాల్లో సగటున ఒక్కో దుకాణం నుంచి రూ.20వేల నుంచి 60 వేల రూపాయల దాకా విక్రయాలు సాగుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. సరిహద్దు దుకాణాల వద్ద జనాన్ని బట్టి కల్తీకల్లు క్షణాల్లో తయారు చేస్తున్నారు. కల్లు తాగినవారు చనిపోయినా, అస్వస్థతకు గురైనా ఎవరు పట్టించుకోవడం లేదు. ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు శాంపిల్ సేకరించి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఏడాది సోమందేపల్లి మండలం ఈదుల బలాపురం వద్ద వలస కార్మికులు కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. మహారాష్ట్రకు చెందిన ఓ కార్మికుడు మృతిచెందాడు. దీనిని అధికార పార్టీకి చెందిన ఓ నేత పంచాయతీ చేసి పాము కాటుతో చనిపోయినట్లు చిత్రీకరించి ప్రచారం చేశారని ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. నాలుగేళ్ల క్రితం లేపాక్షి మండలం తిమ్మగానపల్లి, సిరివరం, మానింపల్లిలో కొంతమంది కల్తీకల్లు తాగి మతిస్థిమితం లేకుండా ప్రవర్తించిన వైనం వెలుగులోకి వచ్చింది. ఇటీవల పెనుగొండ మండలం నాగలూరు, బండపల్లిలో 30 మంది కల్తీకల్లు తాగి తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ఎక్సైజ్ శాఖ అధికారులు శాంపిల్లు సేకరించి చేతులు దులుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా కల్తీ కల్లు తాగిన వారిలో చాలామంది మానసిక అనారోగ్యం బారిన పడుతున్నారు. అయినప్పటికీ అటు పాలకులు గాని ఇటు ఎక్సైజ్ అధికారులు గాని తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా సరిహద్దులో దుకాణాలు ఉదయం నుంచి రాత్రి వరకు కనిపిస్తున్నాయి. కల్లు విక్రయాలు ఆదాయ వనరులుగా మారడంతో వాటికోసం ఇటీవల ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నేతల జోక్యం పెరిగింది. కల్తీ కల్లు నిరుపేదల ప్రాణాలను హరిస్తుంది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీకల్లు విక్రయాలకు అడ్డుకట్ట వేయాలన్న డిమాండ్ జిల్లాలో ఎక్కువగా వినిపిస్తోంది.



రోడ్డు పక్కన జరుగుతున్న కల్తీకల్లు విక్రయం

దుబాయి కరెన్సీ మార్పిడి పేరుతో 8. లక్షలు టోకరా..!

తమ పరిధిలోకి రాదంటూ బాధితులను తిప్పి పంపిన బత్తలపల్లి, అనంతపురం పోలీసులు,



బత్తలపల్లి పోలీసుస్టేషన్ వద్ద బాధితులు

ప్రజాశక్తి బత్తలపల్లి

తమ వద్ద దుబాయి కరెన్సీ ఉంది మార్చుకుని సొమ్ము చేసుకోవాలని దంపతులను అగంతకుడు బురిడీ కొట్టించి రూ. 8లక్షలతో ఉడాయించిన సంఘటన మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. ఈఘటనకు సంబందించి బాధితులు, స్థానికులు తెలిపిన వివరాలు...

ముజహర్ అహ్మద్ అనే వ్యక్తికి అనంతపురం పట్టణంలోని పాతూరు తాడిపత్రి బస్టాండ్ వద్ద మున్సిపల్ కాంప్లెక్స్‌లో చెప్పుల దుకాణంతోపాటు కూల్ డ్రింక్ దుకాణం ఉంది. ఈ నేపథ్యంలో సలీం అనే పేరుతో ఓ వ్యక్తి ముజహర్ అహ్మద్‌తో పరిచయం పెంచుకున్నాడు. 'మిమ్మల్ని చూస్తే చాలా మంచివారుగా ఉన్నా'రంటూ నమ్మబలికాడు. తమది బీహార్ రాష్ట్రమని, తాము పెయింటింగ్ వర్క్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పాడు. తన వద్ద దుబాయి కరెన్సీ ఉందని, వాటిని మార్చుకుంటామంటే ఇస్తానని చెప్పాడు. రూ. 8 లక్షలు ఇస్తే రూ.16 లక్షలు విలువ చేసే దుబాయి కరెన్సీని అప్పగిస్తానని ఆశ చూపాడు. దీంతో ముజహర్ అహ్మద్ ఆశకు పోయాడు. 'మీ వద్దనున్న నోట్లు ఇవ్వండి వాటిని పరీక్షించుకుంటాన'ని అడిగాడు. దీంతో సలీం ఆయనకు దుబాయి నోటు ఇవ్వగా దానిని బెంగుళూరులో తనకు తెలిసిన వ్యక్తిని ముజహర్ అహ్మద్ చూపించాడు. ఆయన ఈ నోటుకు భారత్ కరెన్సీ రూ. 16లు వస్తుందని చెప్పాడు. దీంతో ముజహర్ అహ్మద్‌కు సలీంమీద కొంత నమ్మకం కలిగింది. అయినా దుబాయి కరెన్సీ ఎలా వచ్చిందని సలీంను ప్రశ్నించగా తాను, తన భార్య ముంబైలో వృద్ధురాలి ఇంటిలో పనిచేస్తుండేవారమని, ఇటీవల ఆమె మృతిచెందడంతో ఆమె కుమారుడు తమకు ఈ డబ్బు ఇచ్చాడని నమ్మబలికాడు. తనకు దుబాయి కరెన్సీ పూర్తిగా చూపితేనే నమ్ముతానని ముజహర్ అహ్మద్ చెప్పడంతో బత్తలపల్లికి వస్తే చూపుతానని సలీం సమాధానమిచ్చాడు. దీంతో మూడు రోజుల క్రితం దీంతో ముజహర్ అహ్మద్ బత్తలపల్లికి వచ్చాడు. ఆసందర్భంలో సలీం ముజహర్ అహ్మద్‌ను జన సంచారం లేని ప్రదేశంలోకి తీసుకెళ్లి దుబాయి కరెన్సీని చూపాడు. దీంతో ముజహర్ అహ్మద్‌కు పూర్తి నమ్మకం కలిగింది. అక్కడ నుంచి అనంతపురానికి వచ్చిన ముజహర్ అహ్మద్ డబ్బులు పోగుచేసుకున్నాడు. రూ. 8 లక్షలు తీసుకొని బత్తలపల్లికి వస్తున్నట్లు సలీంకు సమాచారం అందించాడు. అందులో భాగంగా ముజహర్ అహ్మద్ డబ్బులు తీసుకుని తన భార్య ఫరీదాతో కలసి ఆదివారం బత్తలపల్లికి ద్విచక్రవాహనంలో వచ్చాడు. సలీం వీరిని బత్తలపల్లిలోని ఎస్సీ కాలనీ వద్దకు రావాలని సూచించాడు. ఆ ప్రదేశంలో సీసీ కెమెరాలు లేవు. అక్కడకు మజాహర్ అహ్మద్ తన భార్య పరీదాతో కలసి ద్విచక్ర వాహనంలో వచ్చి రూ. 8 లక్షలు సలీంకు అందజేశారు. ఆ సమయంలో సలీం, మరో మహిళ ముజహర్ అహ్మద్ దంపతులకు ఓ బ్యాగు ఇచ్చారు. దుబాయి కరెన్సీ ఉన్న మూట బ్యాగులో ఉందని చెప్పి వారిచ్చిన రూ. 8 లక్షలు తీసుకుని అక్కడ నుంచి కొద్ది దూరం నడుచుకుంటూ వెళ్లి ద్విచక్ర వాహనంలో ఉడాయించారు. ఐదు నిమిషాల తర్వాత ముజహర్ అహ్మద్ దంపతులు బ్యాగు తెరిచి చూసి అవాక్కయ్యారు. అందులో పాత న్యూస్‌పేపర్లు ఉండటంతో లబోదిబోమంటూ బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమకు జరిగిన మోసాన్ని వివరించారు. సలీం అనే వ్యక్తికి తాము డబ్బు ఇచ్చిన దృశ్యాన్ని వారికి తెలియకుండా వీడియో తీసుకున్నామని చెప్పారు. అంతా విన్న పోలీసులు అనంతపురం పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. దీంతో బాధితులు అనంతపురం వెళ్లి అక్కడ పోలీసులను కలిశారు. అయితే ఘటన జరిగింది బత్తలపల్లిలో కాబట్టి అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో బాధితులు తాము ఎవ్వరి వద్దకు వెళ్లాలి.. ఎవరు న్యాయం చేస్తారో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీలపై వేధింపులు ఆపాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్



విలేకరులతో మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న అంగన్‌వాడీలపై పోలీసుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గణేనాయక్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు సిఎం జగన్ ఇచ్చి హామీ మేరకు తెలంగాణ కంటే అదనంగా మెరుగైన వేతనాలు ఇస్తామని చెప్పిన మాటను విస్మరించారన్నారు. అలాగే గ్రాట్యూటీ అమలు, వేతనాలు పెంపుదల కోరుతూ ప్రజా స్వామ్యబద్ధంగా చలో విజయవాడ మహాధర్నాకు వెళ్తుంటే ఇళ్ల వద్ద, బస్టాండ్, రైల్వేస్టేషన్లు, మార్గమధ్యలో ఎక్కడంటే ఎక్కడ అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకుని అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సరికాదన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి, కోశాధికారి జమున మాట్లాడుతూ ముందస్తుగా నోటీసు తీసుకొని వెళ్లలేదంటూ పోలీసులు అంగన్‌వాడీలకు ఫోన్‌లు చేయడం ఇబ్బందికరంగా ఉందన్నారు. ఒత్తిళ్లకు గురై జరగరానివి జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తక్షణమే పోలీసులు వేధింపులు పాలని డిమాండ్ చేశారు. పోలీసుల వైఖరి మారకుంటే పోలీస్ స్టేషన్‌ల వద్దకే వచ్చి ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

సైబర్ మోసాలపై అవగాహన అవసరం : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. క్రెడిట్, డెబిట్ కార్డులు, యుపిఐ, ఓటీపీ ఇతర బ్యాంకుకు సంబంధించిన వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్, ఎస్ఎంఎస్, వాట్సాప్ ద్వారా సంపాదించినప్పుడు ఎలాంటి విషయాలను వారితో చెప్పవద్దని తెలిపారు. లోన్, ప్రైజ్ మనీ, లాటరీ, ఆఫర్లు అంటూ ఏదైనా కాల్ లేదా మెసేజ్ ద్వారా ఎవరైనా సంప్రదిస్తే స్పందించవద్దని తెలిపారు. ఎవరైనా మోసపోయినట్లయితే 1930 లేదా https//cybercrime.gov.in కు ఫిర్యాదు చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ సీనియర్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-అనంతపురం

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఈనెల 16, 17, 18 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా పురుషుల, మహిళల జట్లను అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో ఆదివారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సాఫ్టుబాల్ ఏపీ సీఈఓ సి.వెంకటేసులు, రాష్ట్ర కార్యదర్శి సి.నాగేంద్ర, అధ్యక్షుడు ఎన్.శశిభూషణ్ సాఫ్ట్‌బాల్ అభివృద్ధికి ఆర్డీటీ సహాయం మరువలేదనిదన్నారు. ప్రతి క్రీడాకారుడు జట్టు గెలుపు కోసం పాటుపడాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్లు గెలుపొందినప్పుడే మనకు సహాయ, సహకారాలు అందిస్తున్న ఆర్డిటికే ఇచ్చే నిజమైన గౌరవమన్నారు. అనంతరం జట్టుకు ఎంపికైన క్రీడాకారులు అందరినీ అభినందించారు. కార్యక్రమంలో పీడీలు రామకృష్ణ, బొగ్గు ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, లతాదేవి, పక్కీరప్ప, బొగ్గు రమేష్, చంద్ర, సాయిదీక్షిత్ పాల్గొన్నారు.

పురుషుల జట్టు

పి.అశోక్‌కుమార్, ఎన్.లక్ష్మీకళ్యాణ్, బుడగల అక్షయ్‌సాగర్, ఎం.శివకుమార్, ఇ.వరుణ్‌కుమార్, బి.పృథ్వీరాజ్, కె.లోకేష్, బి.వినోద్, సి.లక్ష్మీనారాయణ, బి.షాకీర్, ఎల్.సింహాద్రి, ఎ.పవన్ కుమార్, కె.సాయివెంకట్, జి.అరవింద్‌రెడ్డి, ఎంసి.రంజిత్‌కుమార్, ఎం. ధనుష్, బి.మహేష్

మహిళల జట్టు

తలారి లక్ష్మి, బి.లావణ్య, వి.సాయిరిషిత, డి.హంసనయన, పి.స్రవంతి, టి.ధరణి, ఎస్.బ్యూలా, ఎం.కీర్తన, ఎం దీక్షిత, జి.నాగప్రసన్నలక్ష్మి, వై ఖ్యాతి కల్యాణి, డి.అమీదాబి, బి.శిరీష, కె.కల్పన, బి.గౌరీప్రియ, ఎస్.మధులత, జి.కీర్తన

ఆరోగ్యవంతమైన జిల్లాను నిర్మిద్దాం

ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ ఎం.గౌతమి




చీపురుతో కసువు ఊడుస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ ఎం.గౌతమి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం జెఎన్‌టియు స్వచ్ఛత హి సేవలో భాగంగా శ్రమదానం చేశారు. ఇందులో భాగంగా నాయకులు, అధికారులు చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. కలుపు మొక్కలను ఏరువేసి చెత్తను తొలగించారు. అనంతరం జెఎన్‌టియు మైదానం వరకూ ర్యాలీగా వెళ్లి మానవహారం ఏర్పాటు చేశారు. తర్వాత స్వచ్ఛతయే సేవ అనే కార్యక్రమానికి ఉద్యమ స్థాయిలో అంకితం అవ్వాలని కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. తర్వాత కాఫీ విత్ కార్మికుల్లో భాగంగా క్లాప్ మిత్రులు, పారిశుధ్య కార్మికులతో కలిసి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌పర్సన్, జెసి, తదితరులు కాఫీ తాగారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఆర్‌డిఓ మధుసూదన్, డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, డిఎల్‌పిఓ సుమన జయంతి, తహశీల్దార్లు శ్రీధర్‌మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో పేదలకు రక్షణ



డిఎం హెచ్‌ఓ కృష్ణారెడ్డి



ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఎంతో రక్షణ కల్పిస్తుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎస్‌వి. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తిస్తామన్నారు. వారికి చికిత్సలను అందించి, అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారికి అధునాతన వైద్య సేవలు అందించడంతోపాటు ఆపరేషన్లు శస్త్ర చికిత్సలు నిర్వహించి సంబంధిత ఆసుపత్రులలో ఆపరేషన్లు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న : శ్రీ సత్య సాయి జిల్లాలోఎన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి, సిబ్బంది కొరత ఏమైనా ఉందా..?

జవాబు: శ్రీ సత్య సాయి జిల్లాలో 41 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కొత్తగా నాలుగు మంజూరు కాగా, వాటిని ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నాం. రెండింటికి స్థల పరిశీలన కూడా చేసాం. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 14మంది సిబ్బంది వున్నారు. ఎక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి లేని కేంద్రాలకు సిబ్బందిని బదిలీ చేశాం. సిబ్బంది కొరత కారణంగా ఇటీవల జిల్లాలో నోటిఫికేషన్ మంజూరు చేసి కొత్తవారిని తీసుకున్నాం.

ప్ర : డెంగీ, మలేరియా వ్యాప్తి చెందకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

జ : గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో డెంగీ, మలేరియాతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక వైద్య సిబ్బందితో నిరంతరం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రతి శుకరవారం డ్రై డే.. ఫ్రై డేను పాటిస్తున్నాం. ఇందులో భాగంగా పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు శుభ్రపరచి, బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ చేపట్టడం, దోమల వ్యాప్తి అరికట్టడానికి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లాంటివి చేపడుతున్నాం. నీటిలో ఉత్పత్తి చెందే డెంగీ దోమ వ్యాప్తి చెందకుండా గ్రామీణ ప్రాంతాల్లో నిలువ ఉంచిన నీటి తొట్టెలను, శుభ్రపరచడం, మురుగు నీటి గుంటలు పూడ్చి వేయడం తదితర కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్ర : జిల్లాలో ఎన్ని జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ?

జ: శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 397 వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా 32 శిబిరాలు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నాం. పట్టణ ప్రాంతాలలో 18, గ్రామీణ ప్రాంతాలలో 379 శిబిరాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజలకు ఏడు పరీక్షలను నిర్వహిస్తున్నాం. 18 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు ఏ వ్యాధి ఉన్నా ఏడు పరీక్షలు నిర్వహించి, శిబిరాలలోనే వారికి వైద్య పరీక్షల నిర్వహించి, అవసరమున్న దీర్ఘకాలిక జబ్బులు కలిగిన వారికి స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్యం అందించి వారి వ్యాధి నయం అయ్యే వరకు సంబంధిత ఆరోగ్య శాఖ పరిధిలో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నాం.

ప్ర : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఎలాంటి చికిత్సలు అందుతున్నాయి?

జ : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులకు దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, హిమోగ్లోబిన్, స్పోటెం, మలేరియా, డెంగీ, యూరిన్ టెస్ట్, తదితర ఏడు పరీక్షలను ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా ఎలాంటి వ్యాధులు ఉన్న వాటిని గుర్తించి. ప్రతి ఇంట్లో ఆరోగ్య సమస్యలను, తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు, శిబిరాలకు తరలించి చికిత్స అందిస్తున్నాం.

వృద్ధుల సంరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్



వృద్ధుడిని సన్మానిస్తున్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి -అనంతపురం

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత వారి పిల్లల మీద ఉందని అదే విధంగా సమాజం కూడా వారి సంరక్షణకు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందనికలెక్టర్ గౌతమి అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లాలోని వివిధ వృద్ధాశ్రమాల్లో ఉన్న వృద్ధులకు జిల్లా వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అపద్బంధు సహాయ సేవ సంఘం, సాయి ట్రస్ట్ ఏర్పాటు చేసిన చీరలు, నిత్యావసర వస్తువులు,ఆశ్రమాలకు కావలసిన వస్తువుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధుల సమస్యలపై జరిగిన చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ అవసానదశలో ఉన్న వృద్ధులకు చేయూత నివ్వాలన్నారు. వారిపట్ల ప్రతి ఒక్కరు ప్రేమ, సానుభూతి, మానవతా దృక్పథంతో ఉండాలన్నారు. కాని ప్రస్తుత పరిస్థితులలో సొంత బిడ్డలు ఉన్న ఏంతో మంది నిరాదరణకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ ప్రతినెలా రూ.2750లు ఇస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని వివరించారు. వృద్ధుల అనుభవం, వారి జ్ఞాన సంపద కుటుంబ సభ్యుల తో పాటు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. తాను వ్యక్తిగతంగా తన అమ్మమ్మ వద్ద ఎన్నో విషయాలు తెలుసుకున్నానని గుర్తుచేసుకున్నారు. అనంతరం 80 సంవత్సరాలు పైబడినా ప్రతి సారి ఓటు హక్కును వినియోగించుకున్న ఆరుగురు వృద్ధులను కలెక్టర్ సన్మానించారు. వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్న సాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయసాయి కుమార్‌ను, ఎజిఎస్‌ఆర్ సంస్థ ప్రమీల రెడ్డిని ఈసందర్భంగా కలెక్టర్ సన్మానించారు. అనంతరం వద్దాశ్రమ వద్దులకు చీరలు, దుప్పట్లను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి క్రిష్టప్ప, ఆర్డీవో, పెన్షనర్ అసోసియేషన్ పెదన్న గౌడ్, శ్రీనివాస రెడ్డి, అపద్బంధువుల సహాయ సేవ సంఘం కార్యదర్శి నాగభూషణం, సాయి ట్రస్ట్ సిబ్బంది నారాయణ నాయక్, రాఘవ, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వద్దులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

'స్వచ్ఛతా హి సేవా'లో జెఎన్‌టియు రిజిస్ట్రార్ సి.శశిధర్


జెఎన్‌టియులో విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న రిజిస్ట్రార్ సి.శశిధర్

ప్రజాశక్తి-అనంతపురం

పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని జెఎన్‌టియు రిజిస్ట్రార్ సి.శశిధర్ సూచించారు. ఆదివారం స్థానిక జెఎన్‌టియు విశ్వవిద్యాలయం, ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అన్నారు. స్వచ్ఛ భారత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిదశ నుంచే 'సేవా కార్యక్రమాల్లో' పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి మాట్లాడుతూ కేవలం చదువులోనే కాకుండా విద్యార్థులు 'సేవా కార్యక్రమాల్లో' ముందుండాలన్నారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత యూనివర్సిటీ పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.విష్ణువర్ధన్, జి.మమత, ఎంబీఏ విభాగాధిపతి టి.నారాయణరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్.శారద, ఎ.పి.శివకుమార్, కె.మాధవి, వివిధ విభాగాల అధిపతులు ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, ఆర్.భువనవిజయ, ఎం.రామశేఖర్‌రెడ్డి, కె.ఎఫ్.భారతి, బి.దిలీప్‌కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలోని ప్రధాన కూడళ్లలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న యువత మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రత లేకపోవడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన లేకపోవడం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ చుట్టూ పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి.నందిత, కీర్తి, శివ, గణేష్, ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు పవన్, తుకారం, అనంతపురం గవర్నమెంట్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గౌతమ్, గణేష్, రాజా, నెహ్రూ యువ కేంద్ర యువ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా అధికారిణి డాక్టర్ ఇ.బి.దేవి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. అనంతపురం ఆదర్శనగర్‌లో కార్పొరేటర్ కమలభూషణ్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఇందులో భాగంగా సచివాలయం ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తను ఏరివేశారు. ఈ కార్యక్రమంలో ఏపిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ఎన్.శ్రీదేవి, లలిత, సూపర్‌వైజర్ కొండమ్మ, నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలాబాషా, మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలోని క్యాంటీన్, మరుగుదొడ్ల వద్ద పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు షేక్ రియాజుద్దీన్, అభి, శివ, నంద, బాలు, రాజు, అంకిత, కార్తికేయ, శివతేజ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ఎంపిపి చంద్రమ్మ, జెడ్పిటిసి పార్వతమ్మ, ఎంపీడీవో అమృతరాజ్ ఆధ్వర్యంలో ఉరవకొండలో ఆదివారం స్వచ్ఛత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల రోడ్లను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లలిత, ఉప సర్పంచి వన్నప్ప, ఇఒఆర్‌డి చంద్రమౌళి, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వార్డు సభ్యులు పద్మావతి, మల్లికార్జున, రఫిక్, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే నిస్వార్థ సేవాసంస్థ వ్యవస్థాపకులు వెంకట్‌గురూజీ ఆధ్వర్యంలో మహాత్మా కళాశాల సమీపంలో ఉన్న పబ్లిక్ జిమ్ వద్ద శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని 1వ వార్డు పార్వతినగర్, 2వ వార్డు కళ్లీమఠం స్కూల్ ఏరియాలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప, కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, 1వ వార్డు సభ్యులు భీమనపల్లి నాగవేణి, వార్డు వాలంటీర్లు, వార్డు ప్రజలతో కలిసి వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ప్రజలందరూ తమవంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు ఇన్‌ఛార్జి పొరాళు శివ, భీమనపల్లి దివాకర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ జగదీష్, సచివాలయ సిబ్బంది శివ, శంకర్, మోహన్, వార్డు వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శెట్టూరు : మండల కేంద్రంలోని పలుచోట్ల ఎంపిడిఒ రఘురామరావు ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఇందులో భాగంగా రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ రఫీ, ఎంపిడిఒ దివాకర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేశారు. అనంతరం పాఠశాల నుండి గాంధీ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా, సర్పంచి సుప్రియ, ఉప సర్పంచి శ్రీరాములు, కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ నిర్మల పంచాయతీ కార్యదర్శులు అశ్వర్థనాయుడు, పరశురాముడు, ఐకేపీ ఏపీఎం తిప్పమ్మ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్లూరు : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడవకల్లు, సూరేపల్లి, అరకటవేముల, పుట్లూరు, తదితర గ్రామాల్లో ఆదివారం శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, తహశీల్దార్ మోహన్‌కుమార్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో తహశీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపిడిఒ నిర్మలాకుమారి ఆధ్వర్యంలో అధికారులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి రామకృష్ణ, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, విఆర్ఒ తాతయ్య, అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : ఎంపీపీ రామిరెడ్డి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్‌లో శ్రమదానం చేశారు. ఇందులో భాగంగా పిచ్చిమొక్కలతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామకృష్ణ, ఇఒఆర్‌డి కమలాబాయి, పంచాయతీ సెక్రటరీ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల పరిధిలో బి.యాలేరులో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణం, మెయిన్‌రోడ్డు, బిసి కాలనీ, తదితర చోట్ల శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శివశంకర్, సర్పంచి రేణకమ్మ, పంచాయతీ కార్యదర్శి రెడ్డమ్మ, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని ఆవులదట్ల, నాగిరెడ్డిపల్లి, మల్లాపురం గ్రామాల్లో ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి హేమంత్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైల్వే డీజిల్ లోకో షెడ్, ప్లాట్ ఫారాలు, రైల్వే కాలనీ, రైల్వే ఆసుపత్రితో పాటు వివిధ ప్రాంతాల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డీఎంఇ రమేష్, డీఎంఇ ప్రమోద్, డాక్టర్ విజయలక్ష్మి, స్టేషన్ మేనేజర్ సురేష్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ మనోజ్ విజయానంద్, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గుత్తి కోట వద్ద పురావస్తు శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ జిల్లా అధికారి బాలకృష్ణ, శైలేంద్ర, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రంగయ్య, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్, న్యాయవాది గంగాధర్ కుమార్, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేటిఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు మెరుగైన సేవలు

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్‌ఎం.ఉమామోహన్‌రెడ్డి


రికార్డులను పరిశీలిస్తున్న ఎల్‌ఎం.ఉమామోహన్‌రెడ్డి

ఉరవకొండ : పాఠకులకు మెరుగైన గ్రంథాలయ సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి సూచించారు. ఆదివారం పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందుబాటులో ఉన్న పుస్తకాలను గ్రంథాలయంలో సమకూర్చాలన్నారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించుకునేలా గ్రంథాలయ పనితీరు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రతాపరెడ్డి, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : స్థానిక గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంవగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రంథాలయ పనితీరు, అందుబాటులో ఉన్న పుస్తకాల సౌకర్యాల గురించి పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, గ్రంథాలయాధికారి హెచ్.రామాంజనేయులు, సిబ్బంది సిద్ధార్థ్, తదితరులు పాల్గొన్నారు.

దాబాలు, హోటళ్లపై దాడులు


హోటల్‌లో దాడులు చేస్తున్న సిఐ అస్రార్‌బాషా

శింగనమల : ఎస్పీ ఆదేశాలతో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న దాబాలు, హోటళ్లపై సిఐ అస్రార్‌బాషా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. అక్రమ మద్యం నియంత్రణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు చేశారు. ముఖ్యంగా ప్రధానంగా జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న దాబాలపై దాడులు కొనసాగాయి. ఎక్కడైనా కర్నాటక మద్యం అక్రమ రవాణా, విక్రయాలు జరుగుతున్నా, దాబాల్లో మద్యం తాగడానికి అనుమతిస్తున్నా పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

ఉరవకొండ : ఓటుహక్కు ఉన్న సీనియర్ సిటిజన్లను గౌరవించి, సన్మానించే బృహత్తర కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ శ్రీకారం చుట్టిందని విడపనకల్లు మండలం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వన్నప్ప తెలిపారు. ఆదివారం విడపనకల్లు మండల కేంద్రంలోని 26వ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న సీనియర్ సిటిజన్లు టీ.తిమ్మప్ప, బండారు.హుస్సేనప్పకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ వీఆర్వో హరి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, ఉలిగప్ప, తదితరులు పాల్గొన్నారు.

విత్తన పప్పుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

పుట్లూరు : మండలంలోని నల్లరేగడి భూములు ఉన్న రైతులు మంగళవారం నుంచి వారి పరిధిలోని ఆర్‌బికెల్లో పప్పుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ కాత్యాయిని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

సాయిట్రస్టు సేవలు అభినందనీయం : హైకోర్టు జడ్జి


హైకోర్టు జడ్జి కె.మన్మథరావును సన్మానిస్తున్న సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్

అనంతపురం : అనంతపురంలో అనాథలు, దివ్యాంగుల కోసం సాయి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని హైకోర్టు జడ్జి, పరిపాలన, వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు కొనియాడారు. జిల్లా పర్యటనకు వచ్చిన జడ్జిని సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్, సభ్యులు ఆదివారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయిట్రస్టు నిర్వహిస్తున్న సేవలను జడ్జికి వివరించారు. అనంతరం సాయిట్రస్టు చేస్తున్న సేవలను జడ్జి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయిట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, నారాయణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

'జస్వంత్ సీడ్స్' తనిఖీ


విత్తనాలను పరిశీలిస్తున్న ఎడిఎ ఎం.రవి

అనంతపురం : అనంతపురం నగరంలోని జస్వంత్ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ను అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రబి సీజన్‌కు సబ్సిడీపై అందజేస్తున్న పప్పుశనగ నాణ్యతను పరిశీలనలో భాగంగా జస్వంత్ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తనిఖీ చేసి రికవార్డులు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు రైతులు అందజేసే సబ్సిడీ పప్పుశనగ నాణ్యత విషయంలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారి అధికారి జె.శశికళ, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలి : ఎమ్మెల్యే తోపుదుర్తి



క్రీడాకారులతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం : రోలర్ స్కేటింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో భాగంగా ఆదివారం 35వ అంతర్ జిల్లా ఛాంపియన్‌షిప్ క్రీడాకారుల ఎంపిక అనంతపురం నగరంలో జరిగాయి. ఈ ఎంపికలో దాదాపు 30 మంది క్రీడాకారులు జిల్లాస్థాయి పాల్గొని ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి


మృతిచెందిన నాగరంగయ్య

పుట్లూరు : అనుమానాదాస్పదస్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని ఎ.కొండాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి అంబేద్కర్ నగర్‌కు చెందిన నాగరంగయ్య (35) సూరేపల్లిలో వివాహం చేసుకున్నాడు. ఈనేపథ్యంలో తాడిపత్రి నుంచి సూరేపల్లి వచ్చి శనివారం సాయంత్రం సూరేపల్లి నుంచి బయలుదేరాడు. అయితే ఆదివారం ఉదయం ఏ.కొండాపురం వద్ద అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ


ప్రజాశక్తి వార్షికోత్సవ సంచికను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని లయన్స్ క్లబ్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉరవకొండ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మల్లికార్జున సామాన్యులతో పాటు కార్మిక లోక సమస్యల పరిష్కారం కోసం ప్రజాశక్తి దినపత్రిక నిరంతరం కృషి చేస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, సామాన్యులతోపాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కథనాలు రాస్తూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు గోపాల్, హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్, మాదిగ ఫెడరేషన్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, లయన్స్ క్లబ్ మాజీ రీజినల్ ఛైర్మన్ బాలచంద్ర, లయన్స్ క్లబ్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ గణేష్‌బాబు, మాజీ సెక్రటరీ లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ సెక్రటరీ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని దీక్షలు చేసినా టిడిపిని నమ్మరు : మాజీ ఎమ్మెల్యే 'విశ్వ'

ఉరవకొండ : ప్రజల ఆస్తులు, సంపదలను దోచుకుతిన్న చంద్రబాబుకు అనుకూలంగా టిడిపి నాయకులు ఎన్ని దీక్షలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జైలుకెళ్తే టీడీపీ నాయకులు తప్ప ప్రజలెవరూ బాధపడటం లేదన్నారు. కేవలం టీడీపీ శ్రేణులు దీక్షలు, ఆందోళనలతో రాద్ధాంతం చేస్తూ ప్రజల సానుభూతి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు అవినీతి పరుడనే వాస్తవాలను టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారని ఎద్దేవా చేశారు. గడిచిన నాలుగున్నరేళ్లలో కనీసం ఒక్క రోజైనా ప్రజల కోసం దీక్షలు చేశారా.. అని ప్రశ్నించారు. వీళ్లు చేస్తున్న ఆందోళనల్లో కుల విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. అదే సమయంలో న్యాయ వ్యవస్థపై, న్యాయమూర్తులపై పరోక్షంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ చందా చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, కమ్మ, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, జోగి వెంకటేష్, వజ్రకరూరు పిఎసిఎస్ ఛైర్మన్ సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, నేతలు వెంకటరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సామానాయక్, సుంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి : జనసేన

అనంతపురం : జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆ పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నగర కార్యవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో టిడిపితో కలిసి ఐక్య కార్యాచరణతో ముందుకెళ్తామన్నారు. ఆ విధంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు సిద్ధం కావాలన్నారు. అధికార వైసిపి అభద్రతా భావం, ఓటమి భయంతో కేసులు పెట్టేందుకు వెనకాడదన్నారు. అయినా జనసైనికులు కేసులకు భయపడద్దన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయరామ్‌రెడ్డి, ఈశ్వరయ్య, సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, మేదర వెంకటేష్, రొళ్ల భాస్కర్, చక్రపాణి, హుస్సేన్, దరాజ్‌బాషా, కుమ్మర నాగేంద్ర, సంజీవరాయుడు, కిరణ్‌కుమార్, జయమ్మ, ముప్పూరి కృష్ణ, సంతోష్‌కుమార్, అనసూయ, దాసరి సరిత, తాతయ్య, శ్రీనివాస్, చిరు, సల్మాన్, హీద్దు, శీన, నజీమ్, దేవరాయలు, విజయ్, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

పిఆర్ చీఫ్ ఇంజినీర్ బి.బాలునాయక్


మాట్లాడుతున్న పిఆర్ చీఫ్ ఇంజినీర్ బి.బాలునాయక్

ప్రజాశక్తి-గుత్తి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలను త్వరగతిన పూర్తిచేయాలని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ బి.బాలునాయక్ ఆదేశించారు. ఆదివారం స్థానిక మండలంలోని ఉబిచెర్ల, పామిడి మండలంలోని ఖాదర్‌పేట గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాధాన్యత భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో ఉండాలన్నారు. భవనాలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఎస్ఇ వై.భాగ్యరాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఇఇ డిఎల్. మురళీధర్, ప్రాజెక్టు డిఇఇ కెవి. ప్రసాద్, క్వాలిటీ కంట్రోలు డిఇఇ భరత్ ప్రకాష్, పిఆర్ ఎఇ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి సంకెళ్లు : టిడిపి


ఉరవకొండలో దీక్షలు చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ :

చంద్రబాబుపై దొంగ కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని టిడిపి వడ్డెర సంఘం నాయకులు ఆరోపించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఉరవకొండలో చేపట్టిన దీక్షలు ఆదివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పక్కనపెట్టి స్వార్ధ రాజకీయాలతో వైసిపి కాలయాపన చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ ఓడిపోతుందని తెలిసి సిఎం జగన్ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వడ్డెర సంఘం నాయకులు లాలుస్వామి, శంకరయ్య, వన్నూరుస్వామి, గాదిలింగ, నాగరాజు, రాము, నారాయణస్వామి, తిమ్మప్ప, చినబాబు, శివ, రాజు, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

నార్పల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా టిడిపి నాయకులు గొడుగులు పట్టుకుని ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ సిఎం జగన్ నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయనకు రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలు, తదితరులు పాల్గొన్నారు.


నార్పలలో గొడుగులు పట్టుకుని నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

బెలుగుప్ప : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన ఆందోళనల్లో భాగంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర ముళ్లకంచ వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామానికి సంకెళ్లు వేస్తున్న సైకో జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవులెన్న సర్పంచి రామ్మోహన్, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు, నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ, పొన్నూరు స్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా క్రికెటర్‌కు సన్మానం


క్రికెటర్ బారెడ్డి అనూషను సన్మానిస్తున్న దృశ్యం

నార్పల : మండలంలోని బండ్లపల్లికి చెందిన అంతర్జాతీయ మహిళా క్రికెటర్ బారెడ్డి అనూషను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌ఛైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ మాట్లాడుతూ బండ్లపల్లి గ్రామానికి చెందిన అనూష ఆసియా క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. అనూష మున్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బండ్లపల్లి నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, దేవాన్ష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రగౌడ్, ఆజప్ప, దుర్గం సర్పంచి సాకే రామాంజనేయులు, నాయకులు వేదాంతం మోహన్, ప్రభుదాసు, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రరాష్ట్ర పోరాట స్ఫూర్తితో సాగాలి


పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి మద్రాసు నుంచి తెలుగువారు ఆంధ్రరాష్ట్ర సాధన కోసం కొనసాగించిన పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి, సామాజిక సాంస్కృతిక వికాసానికి ముందుకు సాగాలని ఎస్‌కెయు విశ్రాంత ఉపకులపతి కాడా రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగ పురుషుల ఆశయాల సాధనకు యువత మహత్తరమైన బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. సరైన విద్యార్జనే అందుకు సాధనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాల కరెస్పాండెంట్ పి.యల్.యన్.రెడ్డి, ఫౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి, విశ్రాంత ఉద్యోగులు రవీంద్రరాజు, మనోహర్, రాయలసీమ సమితి రాజశేఖర్‌రెడ్డి, పాత్రికేయులు వన్నూర్ సాబ్, కవులు రచయితలు మధురశ్రీ, మౌళాలి, రియాజ్ అహమ్మద్, నబీరసూల్, అధ్యాపకులు రసూల్, ఉపాధ్యాయులు లోకన్న, నాగశేషారెడ్డి, జలీల్ అహమ్మద్, యోగా శిక్షకురాలు క్రిష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

ఉరవకొండ : నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎస్సీ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అరుణ్, రషీద్, అశోక్, భరత్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిల కోసం పోరాటం : ఎస్‌టియు

గుత్తి : ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను ప్రభుత్వం చెల్లించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో జిపిఎస్ రద్దుపై జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షన్లపై ప్రభుత్వం ఆర్థిక దాడి చేస్తోందన్నారు. ఆర్థిక ప్రయోజనాలు, కరువు భత్యం, భవిష్య నిధి, జీవిత బీమా, సంపాదిత సెలవు బిల్లులను రెండేళ్లుగా ప్రభుత్వం పెండింగ్ పెట్టిందన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానా న్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకు లు మాదన్న, పెద్దన్న, సుధాకర్, రమేష్‌రెడ్డి, శంకరయ్య, రమణయ్య, సురేష్, ఓబులేసు, సత్య, హనుమన్న, బసవరాజు, సూర్యప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.